

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 1 ఏప్రిల్, 2025 | 8 పేజీలు

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం పుల్లంపేట మండలంలో భాదితుల నివాసాల వద్దకు వెళ్లి 3,42,060 రూపాయలు, పెనగలూరు మండలంలో 1,45,344 రూపాయలు అందజేసి మానవత్వాన్ని చాటుకుని వారిలో సంతోషాన్ని నింపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలందరికీ అండగా ఉంటుందని అధైర్యపడవద్దు అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, రాజుకుంట సర్పంచ్ గుత్తి నరసింహులు,కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

భూమి తగాదాల్లో ఇరు వర్గాల ఘర్షణ

- ఒకరి మృతి, కొందరికి తీవ్ర గాయాలు
- టూ వీలర్ బైకులు ధ్వంసం, నిప్పు
- సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం: మండలంలోని పరిధిలోని మదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పెసల నారాయణరెడ్డి, జయరామి రెడ్డి ఇరు వర్గాలు భూమి తగాదాలో ఘర్షణ పడ్డారు. ఇరువర్గాల ఘర్షణలో 5 టు వీలర్ బైక్‌లు ధ్వంసం అయ్యాయి. అలాగే బైకులకు నిప్పు పెట్టారు. ఈ ఘర్షణలో కొంతమందికి తీవ్ర గాయాలు అయ్యాయి. కాగా పెసల నారాయణరెడ్డి ఘర్షణలో ఒకరు మృతి చెందాడు. మరో కొంతమందికి తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. సమాచారం అందుకున్న ఎస్సై తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను మెరుగైన చికిత్స కొరకు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. ఇరువర్గాలపై కేసు నమోదు చేసి గ్రామాలలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పూర్తి వివరాలను తెలియాల్సి ఉంది.

పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- రూ 3.59 కోట్లతో పశువుల నీటి తొట్ల పనులు
- రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-సంబేపల్లె: రాష్ట్రవ్యాప్తంగా పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, జిల్లాలో పశువుల దాహం తీర్చేందుకు ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 3.59 కోట్లతో 1,115 పశువుల నీటితోట్ల పనులు చేపడుతోందనిరాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం నారాయణరెడ్డిపల్లె గ్రామం కొండావాండ్లపల్లెలో పశువుల నీటి తొట్ల పనులను డిడబ్ల్యూఎంఏ పిడి వెంకట రత్నం, ఎంపీడీవో రామచంద్ర, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. సంబేపల్లె మండలంలో 28 పశువుల నీటి తొట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒక్కొక్క నీటి తొట్టికి ఉపాధి హామీ పథకం కింద 32,200 రూపాయలు పని ప్రదేశంలో బోర్డు ఏర్పాటుకు 1000 రూపాయలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా ఇప్పటికే గ్రామాలలో 40 కోట్ల రూపాయలతోసిమెంట్ రోడ్డు పనులను చేపట్టినట్లు తెలిపారు. ప్రతి పల్లెలో సిమెంట్ రోడ్డు నిర్మాణాలు చేపట్టి ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. కొండా వాండ్లపల్లెలో ఐదు లక్షల రూపాయలతో చేపట్టిన సిమెంట్ రోడ్డు ప్రారంభించారు. రాయచోటి నియోజకవర్గంలో వేసవిలో ప్రజలకు నీటి సమస్యలు లేకుండా చూసేందుకు బోరు బావులను తవ్విస్తున్నట్లు తెలిపారు. నారాయణరెడ్డి పల్లె గ్రామం కొండావాండ్లపల్లె క్రాస్ మెయిన్ రోడ్డు వద్ద బోరు బండికి పూజలు చేసి ప్రారంభించారు. వెలిగల్లు ద్వారా శాశ్వత తాగునీటి పరిష్కారం చేసేందుకు 300 కోట్ల రూపాయలతో 6 మండలాల్లో 780 పల్లెలకు తాగునీళ్లను కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మల్లు నరసారెడ్డి, టిడిపి నాయకులు మడితాటి రవీంద్రారెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, అనంపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో రామచంద్ర ఏపీవో రెడ్డి జవహార్ ఈసీ వెంకటపతి, టిడిపి నాయకులు సహదేవ రెడ్డి, నూరేకరాల రంగారెడ్డి, దుద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ శశిధర్ రెడ్డి, కొండవాండ్లపల్లె మేస్త్రి రమణ, పలువు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా ప్రజలందరూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం రాయచోటి పట్టణంలోని సుధా ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూర అధ్యక్షతన రెవెన్యూ శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖ, పర్యాటక శాఖల ఆధ్వర్యంలో శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని ఉగాది పండుగ వేడుకలకు వీరభద్ర స్వామి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా ఆహ్వానం పలికారు. అలాగే జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, మదనపల్లె సబ్ కలెక్టర్ మెగా స్వరూప్ లను పూర్ణకుంభంతో ఘనంగా ఆహ్వానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పండుగ వేడుకలను ప్రారంభించారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు వారికి ఎంతో ప్రత్యేకమని తెలుగు నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆనందంగా ఆరోగ్యంగా సురక్షితంగా జీవించాలనికోరుకుంటున్నానని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కేజీబీవీ

2 లో

డిఎంహెచ్ఓ కొండయ్యకు ఘన సన్మానం

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. నల్లగొండ్ల కొండయ్య పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా సోమవారం డీఎంహెచ్ఓ కార్యాలయం సిబ్బంది డీఎంహెచ్ ఓ కార్యాలయం నందు సన్మాన సభ ఏర్పాటు చేసి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ డిఎంహెచ్ ఓ కొండయ్య విధులు అంకితభావంతో నిర్వహించి ఉద్యోగులపట్ల సానుకూలతతో ఉండి జిల్లాను టాప్ లో ఉండేవిధంగా కృషిచేసారని కొనియాడారు. పదవీ విరమణ పొందిన డాక్టర్ కొండయ్య మాట్లాడుతూ సిబ్బంది అందరూ నిబద్ధతతో పని చేసి భవిష్యత్తులో వచ్చే అధికారులందరికి నాకు సహ కరించినవిదంగానే సహాయ సహకారాలు అందించి జిల్లా అభివృద్ధికి కృషి చేసి, మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శైలజ, డిఐఓ డాక్టర్ ఉషశ్రీ, డిపిఎంఓ డాక్టర్ రియాజ్ బేగ్, డిఎన్ఎమ్ఓ డాక్టర్ విష్ణువర్ధనరెడ్డి, డెమో దేవశిరోమని, ఎస్ ఓ ఓబులరెడ్డి, పీఎంఓ రవికుమార్, డిపిఓ మునీశ్వర్, ఎన్ హెచ్ ఎం ఏవో ప్రసాద్, మండల వైద్యాధికారులు, సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి:కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి) చిన్నమండెం, రాయచోటి, రామాపురం, సంబేపల్లె, రాయచోటి కేజీబీవీ పాఠశాలలకు చెందిన బాలికలు తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేసి తెలుగు సంస్కృతిని చాటి చెబుతూ చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులందరినీ అలరించాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి, సంప్రదాయ ప్రసాదాలను సభికులందరికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, డిఆర్వో మధుసూదన్ రావు, రాయచోటి తాసిల్దారు నరసింహ కుమార్, దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా అధికారి విశ్వనాథ్, పర్యాటకశాఖ జిల్లా అధికారి నాగభూషణం, వివిధ శాఖల జిల్లా అధికారులు, వీరభద్ర స్వామి ఆలయ ఈవో రమణారెడ్డి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రెడ్డప్పరెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముద్దనూరులో చల్ల పంపిణీ

విశాలాంధ్ర – ముద్దనూరు : స్థానిక యాదవ వీధిలో ఉగాది పర్వదినం పురస్కరించుకొని చల్ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. తర తరాలుగా ఈ చల్ల కార్యక్రమం గ్రామస్తులు నిర్వహిసస్తుమని తెలిపారు. ఈకార్యక్రంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ముందుగా పెద్దమ్మ తల్లికి పూజలు చేసి చల్ల పంపిణి చేసారు.

అనాథ శవానికి పాడే మోసిన ఏఎస్ఐ

విశాలాంధ్ర-సిద్దవటం : శాంతిభద్రతలు కాపాడమే తమ విధి అనుకోకుండా అనాథ శవానికి పాడి మోశాడు స్థానిక ఏఎస్ఐ సుబ్బరామచంద్ర మండలంలోని కనుములోపల్లె రైల్వే స్టేషన్ సమీపం వద్ద గుర్తుతెలియని 60 ఏళ్ల వయసు వృద్ధుడు ఆదివారం సాయంత్రం మృతి చెందాడని స్థానికులు తెలిపారు. సోమవారం కడప నగరానికి చెందిన శ్రీ కాశీ విశ్వనాథ సేవా సమితి ఆధ్వర్యంలో అంత్యక్రియలను నిర్వహించారు. ఈ అంత్యక్రియల్లో స్థానిక ఏఎస్ఐ సుబ్బరామచంద్ర పాడే మోసి మానవత్వాన్ని చాటుకున్నారు. అనాథ వృద్ధుడు మృతి చెందడంతో సిద్దవటం పోలీసులు చుట్టుపక్కల విచారించారు. అతనికి సంబంధించిన వారు ఎవరూ లేకపోవడంతో హిందూ సంప్రదాయం ప్రకారం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ రైటర్ కొండయ్య,సమితి ట్రస్ట్ సభ్యులు గుండ్లకొండ రవి,నాగుల రాంప్రసాద్,దామోదర్ రెడ్డి,లక్ష్మణ్ సురేష్ మధు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది సంబరాలు

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా ఆది,సోమవారాలల్లో ఉగాది సంబరాలు ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా అటు పల్లెటూళ్ళు ఇటు పట్టణాల్లో ఇళ్లను మామిడాకుల తోరణాలతో ఎంచక్కా అలంకరించారు. ఇతర ప్రాంతాలలో ఉన్న విద్యార్థులు, వ్యాపారులు, ఉద్యోగులు అందరూ స్వగ్రామాలకు చేరడంతో అంతా కోలాహలం కనిపించింది. అనంతరం ఉగాది పచ్చడి (షడ్రుచులు) ఆరగించారు. చాలా మంది తెలుగువారు సంప్రదాయ దుస్తులతో కనిపించారు. మమతల పరిమళాలు పంచే ప్రసవాలతో ఆహ్లాదకరమైన వాతావరణం. కష్టాల వడగాడ్పులకు చలించక చైత్రంలో తరువుల్లా స్థిరంగా నిలవడమే లక్ష్యం. ..ఒక్కోసారి ఆశల ఆకులు రాలినా మళ్లీ చిగురు తొడుగుతుందనే ధీమా, నవ జీవితానికదే నాంది, మరెన్నో ఉగాదులకు పునాది. చైత్రమాసంలో ప్రకృతి సప్త వర్ణ శోభితవువుతుంది. మోడువారిన తనువులు చిగురాకుల చీరలు చుట్టి హొయలుపోతాయి. అందాకా మూగబోయిన కోకిల గొంతు సవరించుకుని కిలకిలరాగాలు పలికిస్తుంది. పల్లవాలు సోయగాలు పోతే మల్లెలు మధుర పరిమళాలు వెదజల్లుతాయి. చైత్ర మాసాన్ని మధుమాసంగానూ పిలుచుకుంటాం. మధువు అంటే తేనె. జీవితం తేనెలా అమృతతుల్యం కావాలనేది ఉగాది పండుగ ఆంతర్యం. ఈ ఏడాది అంతా మేలు జరగాలని ఆశిద్దాం..

ఒంటిమిట్ట శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పనుల పరిశీలన

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఏకశిలానగరంలో ఏప్రిల్ 05 నుండి ఏప్రిల్ 15 వరకు జరుగనున్న శ్రీ కోదండరామ స్వామి ఆలయం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పనులను టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం పరిశీలించారు. కడప జిల్లా కలెక్టర్ డా.చెరుకూరి శ్రీధర్, ఎస్పీ ఈజీ అశోక్ కుమార్‌లతో కలసి సోమవారం కళ్యాణ వేదిక ప్రాంగణాన్ని టిటిడి జేఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో వి. వీరబ్రహ్మం అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా కళ్యాణ వేదిక ప్రాంగణానికి చేరిన జేఈవో ఏప్రిల్ 11న జరుగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కళ్యాణ వేదిక పక్కన ఉన్న పీఏసీ బిల్డింగ్ పనులను పరిశీలించారు. ఏప్రిల్ 11వ తేదీన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కడప ఎయిర్ పోర్ట్ నుండి ఒంటిమిట్ట కళ్యాణ వేదిక ప్రాంగణానికి చేరుకోనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రివర్యులు రానున్న మార్గాలలో ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలతో చర్చించారు. బాకారాపేటలో పార్కింగ్ రోడ్ డైవర్షన్ మార్గాలను, భక్తులు ప్రవేశించే, నిష్క్రమణ మార్గాల్లో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ముందస్తుగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్యాలరీలలో భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు, సీతారాముల కళ్యాణం ముత్యపు తలంబ్రాలు ప్యాకెట్లు పంపిణీ చేసేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు, అత్యవసర పరిస్థితుల్లో గ్యాలరీల నుండి బయటకు వచ్చేలా అత్యవసర మార్గాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కళ్యాణ వేదిక ప్రాంగణం వద్ద పెండింగ్ పనులు, మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దాదాపు 2 వేల మంది పోలీసు సిబ్బందితో భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి తొక్కిసలాటలకు అవకాశం లేకుండా క్షేత్ర స్థాయిలో పటిష్టంగా ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. కళ్యాణ వేదిక ప్రాంతంలో జిల్లా కలెక్టర్ ఇచ్చిన పలు సూచనలకు తగ్గట్లుగా అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, అగ్నిమాపక, పోలీస్, అన్నప్రసాదాలు పంపిణీకి ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని జేఈవో సూచించారు. అనంతరం పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ, పోలీసు, టిటిడి అధికారుల సమావేశంలో శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో టిటిడి సీఈ సత్యనారాయణ, ఎస్ ఈలు వేంకటేశ్వర్లు, మనోహర్, కడప ఆర్డీవో జాన్ ఎర్విన్, జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రంజాన్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి

విశాలాంధ్ర-రాజంపేట: రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులతో ప్రార్థనలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, మైనార్టీలకు ఎప్పుడు అండగా ఉంటామని, తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులతో రాజంపేట నియోజకవర్గంలోని పలు ఈద్గాల వద్ద ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో మైనార్టీలకు అండగా ఉంటామని హామీ ఇస్తున్నానని, నెల రోజులపాటు ఉపవాసం ఉంటూ మా అన్నదమ్ములు ఎంతో పవిత్రంగా పండుగను జరుపుకుంటారని, అలాంటి పండుగలో పాల్గొనడం చాలా ఆనందం కలిగిస్తోందని ఆయన తెలియజేశారు. ముస్లిం సోదరులు ఎక్కడైనా ఎప్పుడైనా తన అవసరం ఉంటే 24 గంటలు అందుబాటులో ఉంటానని, వారి సమస్యలు తీర్చేందుకు, వారి తరుపున అండగా నిలిచేందుకు తోడుంటానని ఆయన తెలియజేశారు. ముస్లిం మైనార్టీలకు అండగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, మైనార్టీలతో మమేకమై ఉండడమే తనకు ఇష్టమని, ప్రభుత్వం కూడా ఇప్పటికే ముస్లిం మైనార్టీల రంజాన్ ఇఫ్తార్ విందులకు నిధులు కూడా విడుదల చేసిందని, అలాగే అనేక విధాలుగా వారికి అండగా నిలుస్తుందని ఆయన తెలియజేశారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి పండుగను ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని, ఆనందంలో తమను భాగస్వాములకు చేసినందుకు మరింత ఆనందం కలిగిస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి మైనార్టీ నాయకులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్

విశాలాంధ్ర-సిద్దవటం : ముస్లింలు పవిత్రంగా భావించే 'దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ అని ఇమామ్ పీర్ బాషా ఖాద్రి అన్నారు. మండలంలోని అన్ని మస్జిద్ లతో పాటుగా టక్కోలు, భాకరాపేట ఈద్గాల్లో, మండలకేంద్రమైన సిద్దవటం దిగువపేట, ఎగువపేట కు చెందిన వారు ఎస్. రాజంపేట సమీపంలోని ఈద్గాల్లో సోమవారం పవిత్ర రంజాన్ ప్రార్థనలు నిర్వహించుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ, పర్వదినం అంటే శుభవేళ, ఉత్సవ సమయం అని అర్థం. పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తూ ఉన్నాయి. పండుగ మానవాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే 'రంజాన్' పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది. నమాజ్ దుష్టచింతనల్ని, దురాగతాల్ని, కుహనా

సంస్కారాన్ని ఎదుర్కోగలదు. సత్ప్రవర్తనను నేర్పించగలదు. సత్ప్రవర్తనగల వ్యక్తి సర్వేశ్వరుని దృష్టిలో అందరికన్నా మిన్న (ఖురాన్ 49:13) ఈదను శ్రామికుని వేతనం లభించే రోజు అని ఖురాన్ విస్పష్టం చేసింది. నెల రోజులు కఠోరవ్రతం పాటించినవారి శ్రమకు పరిపూర్ణ ప్రతిఫలం ఈ రోజే లభిస్తుందని విశ్వాసం. పర్వదినాన ఉదయం స్నానపానాదులు ముగించుకుని వస్త్రాలు ధరించి సుగంధం పన్నీరు పూసుకుని తక్బీర్ పఠిస్తూ మస్జిద్ కు చేరుకున్నారు. మస్జిద్ లో ప్రార్థన చేశారు. ఇహ్‌దినస్సిరాత్ ముస్తఖీమ్ (మాకు సన్మార్గాన్ని చూపు). సమస్త మానవాళి హృదయాల్ని సద్బుద్ధితో నింపాలని అల్లాహ్ ను కోరడం జరుగుతుందన్నారు. రంజాన్ పండుగ మతసామరస్యానికి, పరస్పర సదవగాహనకు, సమైక్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. అనంతరం ముస్లిం సోదరులు రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

బస్సు ఢీ - యువకుని పరిస్థితి విషమం

విశాలాంధ్ర-సిద్ధవటం : రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మండల కేంద్రమైన సిద్ధవటం కడప-బద్వేల్ ప్రధాన రహదారిలో ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొన్న ఘటనలో మండలంలోని సంటిగారిపల్లి గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు ప్రదీప్ కుమార్ రెడ్డికి తీవ్ర గాయాలయిన విషయం పాఠకులకు విధితమే. ప్రదీప్ కుమార్ రెడ్డికి సంతూర్ సోప్స్ సేల్స్ మ్యాన్‌గా విధులు నిర్వహిస్తూ సిద్ధవటం నుంచి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా సిద్ధవటంలో ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొనడంతో తలకు, ఎడమ కాలుకు తీవ్ర గాయాలు కాగా గాయపడ్డ యువకున్ని మెరుగైన వైద్య సేవలు కోసం 108 వాహనంలో కడప రిమ్స్ తరలించారు. రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుని పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం కడప నగరంలోని ప్రైవేటు వైద్యశాల ప్రముఖ న్యూరాలజిస్ట్ జగదీశ్వర్ రెడ్డి వద్ద చేర్పించారు. ఈ మేరకు సోమవారం బాధితుని తండ్రి పోతుల రామక్రిష్ణా రెడ్డి ఫిర్యాదు చేసినట్లు ఏఎస్ఐ సుబ్బరామచంద్ర తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

అంబేద్కర్ జయంతి వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జై భీమ్ మాల మహాసేన అధ్యక్షులు పల్లెకొండు సంపత్, ప్రధాన కార్యదర్శి చైతల్యల ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వారోత్సవాల పోస్టర్‌ను కడప మేయర్ కొత్త మద్ది సురేష్ బాబు, మాజీ ఉప ముఖ్యమంత్రి యస్ బి అంజాద్ బాషా ఆవిష్కరణ చేసారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 1 నుండి 14వ తేదీ వరకు అంబేద్కర్ జయంతి వారోత్సవాలు, రాజ్యాంగంపై అవగాహన వకృత్వ, వ్యాస రచన పోటీలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించ తలపెట్టడం ఆ మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్ విశిష్టత స్కూల్ నుంచి కాలేజీ విద్యార్థుల వరకు అవగాహన కల్పించడం గొప్ప కార్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ మాల మహాసేన కార్యవర్గ సభ్యులు, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల కేంద్ర పరిధిలోనే శ్రీకృష్ణ దేవరాయల బలిజ తెలగ కాపు అన్నదాన సత్రం ఆధ్వర్యంలో నూతనంగా చలివేంద్రాన్ని స్థానిక ఐదు రోడ్ల కూడలి నందు శ్రీకృష్ణ దేవరాయల బలిజ తెలగ కాపు సంఘం పెద్దలు వారి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తోట్లపల్లి అచ్చులానంద ఆశ్రమం మఠాధిపతులు శ్రీ విరజానంద స్వామివారి, ఈశ్వరిదేవి ఆలయ మఠాధిపతులు వీర శివకుమార్ స్వామి చేతుల మీద ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బద్వేల్ శ్రీకృష్ణ దేవరాయల బలిజ తెలగ కాపు అన్నదాన సత్రం సభ్యులు అశోక్ కుమార్ రాయల్, దర్మిశెట్టి వెంకట సుబ్బయ్య, బద్వేల్ బిజెపి టౌన్ సెక్రెటరీ, బ్రహ్మంగారిమఠం మాజీ ఎంపిటిసి సభ్యులు పసుపులేటి రామయ్య, శేనగినేని రమణ రాయల్, శివయ్య వినోద్ కుమార్, చరణ్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చౌడేశ్వరిదేవి జ్యోతుల మహోత్సవం

పుష్పపల్లకిలో ఊరేగిన అమ్మవారు

విశాలాంధ్ర-మదనపల్లె: శ్రీ"విశ్వావసు"నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా మదనపల్లెలో శ్రీచౌడేశ్వరిదేవి జ్యోతుల మహోత్సవం ఆదివారం రాత్రి కన్నులపండుగగా జరిగింది. తొగటవీర క్షత్రియులు శ్రీచౌడేశ్వరి దేవిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు, అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయం ముందు ఏర్పాటుచేసిన అగ్నిగుండంలోకిభక్తులు దిగి మొక్కులు చెల్లించుకున్నారు. నీరుగట్టువారిపల్లెలోని వీధుల గుండా బ్యాండు మేళాల మధ్య జ్యోతులను ఊరేగింపుగా తీసుకెళ్లారు. జ్యోతుల ఊరేగింపుకు వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం పుష్ప పల్లకిలో ఊరేగిన అమ్మవారు భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, కోళాటాలు, చెక్కభజనలు, బళ్ళారి డ్రమ్స్ ఆకట్టుకున్నాయి. మంగళవారం ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన ఉట్ల తిరునాల సందడిగా సాగింది. చౌడేశ్వరిదేవి ఉగాది మహోత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయకమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలి

నిరసనగా నల్లరిబ్బన్లతో ప్రార్థనల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేత

విశాలాంధ్ర- మదనపల్లె : కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేస్తూ మదనపల్లె కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్ చేతికి నల్లరిబ్బన్ తో సోమవారం జరిగిన రంజాన్ ఈద్గా ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, ముస్లిం సోదరులు నల్లరిబ్బన్లు ధరించి రంజాన్ ప్రార్థనలకు హాజరయ్యారు. ప్రార్థనల అనంతరం రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ స్వయంప్రతిపత్తి ఉన్న వక్ఫ్ బోర్డు చట్టంలో సంబంధంలేని వారిని చొప్పించేలా సవరణ బిల్లు తేస్తున్నారన్నారు.

ఘనంగా సిద్దయ్య స్వాములవారి వారి ఆరాధన మహోత్సవం

వృషభ రాజములను ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని ముడమాలలో వెలిసి ఉన్న శ్రీ శ్రీ సిద్దయ్య స్వాముల వారి కుమారుడు పెద్దపీరయ్య స్వాముల వారి ఆరాధన మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అందులో భాగంగానే ఉదయం తెల్లారి జాము నుండి ప్రత్యేక పూజలు అభిషేకాలు కార్యక్రమాలతో పాటు గ్రామోత్సవం రథదాతలు కీర్తిశేషులు కనపర్తి నాగిరెడ్డి వారి కుమారులు మరియు పాలగిరి ఓబుల్ రెడ్డి వారి సహోదరులు వైభవంగా నిర్వహించారు రేలారే రేలా ప్రోగ్రాం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్ణయించారు అనంతరం వృషభ రాజముల చిన్న బండ ఎక్కువ దూరం లాగేన బహుమతులు మొదటి బహుమతి 30 వేల 16 రూపాయలు మూడో ద్వితీయబహుమతి 2016 తృతీయ బహుమతి 15,016 చతుర్థి బహుమతి 5,016 పంచమా బహుమతి 4,16 పెద్ద బండ లాగుడు పోటీలలో వృషభ రాజముల ప్రారంభించిన కడప జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి ప్రారంభించి మొదటి బహుమతి, 1,00,116 దాతలు కీర్తిశేషులు ముత్యాల పిచ్చి రెడ్డి కుమారుడు ముత్యాల రామ గోవిందరెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి సభ్యులు జిల్లా పరిషత్ చైర్మన్ తనయుడు చేతులమీదుగా బోరు రెడ్డి కేశవరెడ్డి నంద్యాల మండలం బహుమతులు అందజేశారు. ద్వితీయ, బహుమతి 70,116 గణపతి నాగిరెడ్డి కుమారులు రామసుబ్బారెడ్డి మరియు నేలటూరు సుబ్బారెడ్డి మాజీ సింగల్ విండ్ అధ్యక్షులు మలువుడుపాడు బ్రహ్మంగారిమఠం తృతీయ బహుమతి 45 ,116 కొనకొండు కొండయ్య ఆచార్యులు వారి సన్స్ ముడమల చతుర్ధ బహుమతి 30,116 బసిరెడ్డి పుల్లారెడ్డి కుమారులు దుగ్గిరెడ్డి జోకుపల్లి పంచమ బహుమతి 15,0116 సిద్దయ్య గారి మఠం మఠాధిపతులు వారి బహుమతి 13, మనుముల గుండు ఎత్తిన వారికి బహుమతులు 16 మనుముల గుండు ఎత్తిన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ నేతలు హాజరై ఉత్సవాలలో పాల్గొన్నారు మండల పరిషత్ అధ్యక్షులు వీరనారాయణరెడ్డి, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, నేలటూరు సుబ్బారెడ్డి, మాజీ దువ్వూరు జడ్పిటిసి సభ్యులు గుడిపాటి బాబు,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ పుట్టా ఆనంద్ యాదవ్ నాయకులు సాంబశివరెడ్డి, కానాల మల్లికార్జున రెడ్డి పూజా శివ యాదవ్ లగసాని వీరయ్య యాదవ్ గంగరాజు ఉత్సవాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మైదుకూరు డిఎస్పి ఆదేశాల మేరకు మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్ బ్రహ్మంగారిమఠం ఎస్సై చంద్రశేఖర్ వారి సిబ్బందిని ఎయస్ ఐ,గురప్ప తో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ఉత్సవాలను విజయవంతం చేశారు.

బిల్లప్ ఈద్గాలో రంజాన్ ప్రార్థనలు

హాజరైన పెద్ద దర్గా పీఠాధిపతి ఆరిఫుల్లా హుసేని

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని బిల్లప్ వద్ద ఉన్న ఈద్గా మైదానంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సోమవారం ఈ ప్రార్థనలకు పెద్ద దర్గా పీఠాధిపతి ఆరిఫుల్లా హుసేని హాజరయ్యారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత గురువులు (మౌల్వి) ముఫ్తి న్యామతుల్లా రంజాన్ సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, దర్గా అమీర్, సీనియర్ నాయకులు సుభాన్ బాషా, కార్పొరేటర్లు మహమ్మద్ షఫీ, మహమ్మద్ రఫీ, వివిధ పార్టీల నాయకులు నజీర్ అహ్మద్, అమీర్ బాబు, సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, పీస్ స్కూల్ సయ్యద్ గౌస్ పీర్, ఆరీఫుల్లా, సుభాన్ బాషా, అఫ్జల్ ఖాన్, గులాం తారిక్, డాక్టర్ అస్గర్ అలీ, అహ్మద్, దస్తగిరి, ముస్లిం మత పెద్దలు హాజరయ్యారు. ప్రార్థనల అనంతరం పలువురు మీడియాతో మాట్లాడారు. ప్రతి ఒక్కరికి శుభం చేకూర్చాలని ప్రార్థనలు చేసినట్లు పేర్కొన్నారు.

ఒంటిమిట్టలో ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర- ఒంటిమిట్ట: ఒంటిమిట్ట మండలంలో సోమవారం రంజాన్ పండుగను ముస్లిం సోదరులుఘనంగా జరుపుకున్నారు సందర్భంగా ముస్లిం సోదరులు ఒంటిమిట్ట మండలంలో ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. ఈద్-ఉల్-ఫితర్, సందర్భంగా ఉదయం 9 గంటలకు మసీదులు, ఈద్గా వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒంటిమిట్ట, ఈద్గా వద్ద అలాగే మలకాటి పల్లె గ్రాస్ చెరువు కట్ట సమీపంలో ఉన్న మదరస, రాచపల్లి, సీతాపురం, మంటపంపల్లి, కోన రాజు పల్లి, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థన చేశారు అనంతరం వారు పరస్పరం ఈద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖ్వారీ అబ్దుల్ సుభాన్, డీలర్ మస్తాన్, జామియా మసీద్,ముత్తవల్లి హబీబ్, హోటల్ సత్తార్, డాక్టర్ జిలాని భాష,జాకీర్ హుస్సేన్, మహమ్మద్ రఫీ, చాంద్ బాషా, మహమ్మద్ ఆరిఫ్, అజ్మతుల్ల అమనుల్లా, కరిముల్లా, ముస్తఫా, రసూల్, పీరుల్లా, కాలేశ,కమల్ భాష, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

పాండు సేవలు ఎంతో విలువైనవి

ఎంఈవోలు మస్తాన్ వలి, నిర్మల

విశాలాంధ్ర -కలసపాడు : సుధీర్ఘ కాలం పాటు ఎస్జీటిగా, పిఎస్ హెచ్‌యంగా కలసపాడు మండలంలో ఉపాధ్యాయుడుగా కె.పాండు చేసిన సేవలు ఎనలేనివని కలసపాడు ఎంఇవో ఎస్.మస్తాన్ వలి, కాశినాయన ఎంఇవో ఓ.నిర్మల పేర్కొన్నారు. మండలంలోని పుల్లారెడ్డిపల్లెలో పిఎస్ హెచ్‌యంగా పనిచేస్తూ పదవీవిరమణ చెందిన కె.పాండు సన్మాన కార్యక్రమంను సోమవారం కలసపాడులోని ఎంపిపి స్కూలు నందు మండల ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఇవోలు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, అటువంటి అవకాశం దొరకడం అదృష్టంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర సిపియస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం, రాష్ట్రకౌన్సిలర్ చంద్రహాసరెడ్డి, జడ్పీహెచ్ ఎస్ ఇ.రామాపురం హెచ్ యం కమాల్, జిల్లా కార్యవర్గసభ్యులు శేఖర్ బాబు, పుల్లారెడ్డి, సత్యనారాయణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు వీరాస్వామి, నాగేంద్రరావు, ఎస్టీయు కార్యకర్తలు, కలసపాడు, కాశినా యన, బి.కోడూరు, పోరుమామిళ్ళ, బి.మఠం మండలాల ఉపాధ్యా యినీ ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు



విశాలాంధ్ర - పీలేరు: పీలేరులో ఘనంగా రంజాన్ వేడుకలు జరిగాయి.స్థానిక మదనపల్లి రోడ్డు లోని బోదేశ వల్లి దర్గా సమీపంలో ఉన్న ఈద్ గా మైదానం లో పీలేరు పట్టణం లోని పలు మసీదులలోని ముస్లిం మత పెద్దలు, గురువులు ఐక్యమత్యంగా కలసి మెలసి ఈద్ గా వద్ద చేరుకున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ప్రత్యేకంగా పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ గా వద్ద పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో పీలేరు అర్బన్ ఎస్. ఐ. బాలకృష్ణ, పోలీస్ సిబ్బంది భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు.

పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతిపై విచారణ జరపాలి

విశాలాంధ్ర - ముద్దనూరు: మత భోధకులు పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని పట్టణ క్రైస్తవ సంఘాల మత గురువులు ప్రసన్న సంతోష్ కుమార్, జెడి వినయ్ కుమార్, ప్రభాకర్, మరిరెడ్డి కోరారు. పట్టణ క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎల్ ఎమ్ కాంపౌండ్ నుంచి పాత బస్టాండ్ మీదుగా నాలుగు రోడ్ల కూడలి వరకు శాంతియుతంగా నిరసన ర్యాలీ చేశారు. అనంతరం మానవాహారంగా ఏర్పడ్డారు. అనంతరం ప్రవీణ్ కుమార్ ఆత్మకు శాంతి కలగాలని మత గురువులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల పెద్దలు, మహిళలు, యువకులు, పిల్లలు, సిస్టర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

విశాలాంధ్ర - వల్లూరు: కడప తాడిపత్రి జాతీయ రహదారి సత్య గ్రీన్ సిటీ వద్ద ద్విచక్ర వాహనం కారు ఢీకొన్న సంఘటనలో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. సోమవారం పోలీసులు అందించిన సమాచారం మేరకు క్షతగాత్రుడు వల్లూరుకు చెందిన హఫీజ్‌గా గుర్తించారు. క్షతగాత్రుడు వ్యక్తిగత పనిమీద వల్లూరు నుంచి ద్విచక్ర వాహనంలో కడపకు వెళుతుండగా కడప నుంచి ఎర్రగుంట్ల వైపు వస్తున్న కారు ఢీకొనడంతో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుని చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా కడప రిమ్స్ కు తరలించారు. క్షతగాత్రుడు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని రిమ్స్ వైద్యులు తెలిపారని వల్లూరు పోలీసులు తెలిపారు. పోలీసులు సంఘటనపై దర్యాప్తు చేసి కేసు నమోదు చేస్తామని తెలిపారు.

600 కుటుంబాలకు చికెన్ పంపిణీ చేసిన డా.మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర - ముద్దనూరు: రంజాన్ సందర్భంగా 600 కుటుంబాలకు చికెన్ పంపిణి చేశామని డా.మధుసూదన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన పెళ్లిరోజు పురస్కరించుకొని ముస్లిం,దూదేకుల, కార్మిక సోదరులకు పదిరకాల కూరగాయలు,చికెన్ ఆయన కుమారుడు గుణవంతురెడ్డితో కలిసి అందించామని ,గత 5 సంవత్సరాలుగా ఇస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

50శాతం రాయితీని సద్వినియోగం చేసుకున్న కడప నగర ప్రజలు

కోటి రూపాయలు దాటిన కలెక్షన్



విశాలాంధ్ర - కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను, కుళాయి పన్ను కట్టేందుకు పండుగ దినాలలో ఏర్పాటుచేసిన కౌంటర్ల ద్వారా ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 31.03.2025 లోపు ఒకేసారి ఏకమొత్తంలో చెల్లింపు చేసినట్లయితే అట్టి చెల్లింపుదారులకు వడ్డీ 50% రాయితీని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 25.03.2025 న ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాల మేరకు సోమవారం ఒక్క రోజులోనే ఇంటిపన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిలను అనగా ఈ ఆర్ధిక సంవత్సరం వరకు వున్న బకాయిలు 50% వడ్డీతో ఒకేసారి ఏకమొత్తంలో చెల్లించి మిగతా 50% వడ్డీ రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకున్నట్లు కమీషనర్ తెలిపారు.

అంగరంగ వైభవంగా బి.ఎర్రగుడి చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు

విశాలాంధ్ర - లక్కిరెడ్డిపల్లి: మండల పరిధిలోని కొనంపేట బి.ఎర్రగుడి గ్రామము నందు వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చాలని అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించారు. చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయం నుంచి ఊరేగింపుగా బిందు సేవకు బోరు దగ్గరికి వచ్చారు. కలశాలు ధరించిన భక్తులు ఆలయానికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఆదివారం రాత్రి 10:00 గంటలకు శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు జ్యోతిని, కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ప్రధమ జ్యోతిని వెలిగించారు. రెండవ జ్యోతిని తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ, జాతీయ అధ్యక్షులు బండారు రఘురామయ్య వెలిగించారు. జోతులతో, నాద బృందాలు, అమ్మవారిని,భక్తిశ్రద్ధలతో తలపై ఉంచుకొని, అమ్మవారి భక్తి గీతాలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, విశేషంగా అలంకరించింది. బాణసంచా పేలుస్తూ,మంగళ వాయిద్యాల మధ్య ఊరేగింపుగా, కనువిందుగా అమ్మవారు జ్యోతి స్వరూపిణిగా, ఆలయ వీధులలో, ప్రజలకు భక్తులకు, దర్శనమిచ్చారు. సోమవారం ఉదయం 6:00 గంటల వరకు అమ్మవారి గ్రామోత్సవం కన్నుల పండువగా సాగింది. జ్యోతి ఉత్సవాలను చూసేందుకు వివిధ మండలాల పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు తరలిరావడంతో, అన్ని వీధులు కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అధ్యక్షులు కొరకూటి నరసయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గుద్దేటి రెడ్డెయ్య, ఆలయ కమిటీ సభ్యులు భోజనపు వెంకటరమణ, భోజనపు లక్ష్మీనారాయణ, కొరకూటి గోవిందు, కొరకూటి వీర నరసింహులు, భోజనపు రామయ్య, డక్కఓబులేసు, చిన్న గాలి మోహన్, దండే శ్రీనివాసులు భోజనపు రామకృష్ణ, టేకూరి వెంకటసుబ్బయ్య, తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ గౌరవాధ్యక్షులు సంగీనాథం ఆంజనేయులు, రాయవరపు రామచంద్రయ్య, అధ్యక్షులు కళ్యా సుధాకర్, ప్రధాన కార్యదర్శి పల్లా నరసింహారావు, కోశాధికారి టేకూరి సుదర్శన్, గౌరవాధ్యక్షులు సుంకర రామచంద్రుడు, బి ఎర్రగుడి ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక అన్నమయ్య జిల్లా అధ్యక్షునిగా వీరబల్లి వెంకటరమణ

విశాలాంధ్ర - లక్కిరెడ్డిపల్లి: జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక అన్నమయ్య జిల్లా అధ్యక్షునిగా వీరబల్లి వెంకటరమణను నియమించినట్లు చేతివృత్తుల జాతీయ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన వీరబల్లి వెంకటరమణ మాట్లాడుతూ నా మీద ఎంతో నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతాయుతమైన జిల్లా అధ్యక్ష పదవి అందించినందుకు జాతీయ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జునకు కృతజ్ఞతలు తెలిపారు. వెంటనే మండల అసెంబ్లీ కమిటీలు ఏర్పాటు చేసి చేతి వృత్తి చేసే ప్రజల సమస్యల పైన ఎప్పటికప్పుడు స్పందించి వాటిని పరిష్కరిం చేందుకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా చేతివృత్తుల ఐక్యవేదిక అన్నమయ్య జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన వీరబల్లి వెంకటరమణకు పలువురు అభినందనలు తెలియజేశారు.

అలరించిన అన్నమాచార్య సంకీర్తనలు

విశాలాంధ్ర-సంబేపపల్లె: సంబేపల్లె గుహేశ్వరి పశుపతి నాధ ఆలయంలో సోమవారం అన్నమాచార్య ప్రాజెక్టు వారిచే ఏర్పాటు చేసిన సంకీర్తనలు, హరికథ కాలక్షేపం భక్తులను ఎంతో అలరింపచేశాయి. భాగవతార్ అనసూయ, గాత్రం:జి.రెడ్డెమ్మ, తబలా:తిప్పయ్య, వయోలిన్ విజయ్ కుమార్ కళాకారులు భక్తులను ఆధ్యాత్మిక ప్రపంచంలోనికి లీనమయ్యేలా చేశారు. గ్రామంలోని భక్తులు ఆలయంలో పూజలు నిర్వహించి హరికథ కాలక్షేపాన్ని ఆలకించారు.

ముస్లింలకు పవిత్రమైన పండుగ రంజాన్

విశాలాంధ్ర-సంబేపల్లె: ప్రతి ముస్లిం సోదరుడికి అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్ పండుగ. రంజాన్ పండుగకు ముందు ఒక నెలపాటు ఉపవాస దీక్ష చేపట్టి ఈ మాసాన్ని అత్యంత పవిత్రమైన మాసంగా ఉపవాస దీక్షలు చేపట్టి రంజాన్ పండుగను జరుపుకుంటారు. సోమవారం రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ తెలుపుతూ ఈద్గా వద్ద ప్రార్థనలు చేపట్టారు. ఈ ఏడాది ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని ప్రార్థనలు చేశారు. మండలంలోని శెట్టిపల్లె కస్పా, దేవపట్ల కస్పా, మహమ్మద్ నగర్, అసంజీవాండ్లపల్లి, దేవలంపేట, మమ్ము సాహెబ్ ఇల్లు ముస్లిం సోదరులు ఉన్న ప్రతిచోట పండుగ సంతోష వాతావరణ మధ్య జరుపుకున్నారు.

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌పై దాడి

విశాలాంధ్ర- మదనపల్లె: సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పై సొంత బంధువులే దాడి చేసి గాయపర్చారు. ఈ సంఘటన ఆదివారం రాత్రి పట్టణంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. అనపగుట్టలో నివాసముంటున్న వినోద్ కుమార్ రెడ్డి (31) బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నాడు. ఉగాది పండుగ సందర్భంగా స్వగ్రామం మదనపల్లె కు వచ్చాడు. అనక అమ్మమ్మను పలకరించేందుకు స్థానిక ఎస్బీఐ కాలనీలో ఉండే మేనమామ మేకల వెంకటరమణారెడ్డి ఇంటికి వెళ్లాడు. అమ్మమ్మ ను ఎందుకు సక్రమంగా చూసుకోవడం లేదని మేనమామ ను అతని కుమారుడు సురేందర్ రెడ్డి లను నిలదీశాడు. ఆమెను బాగా చూసుకోవాలని మరోసారి ఇలా జరిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించి వెళ్లిపోయాడు. అనంతరం బెంగుళూరు కు బయల్దేరేందుకు రాత్రి ఆర్టీసీ బస్టాండ్ కు వెళ్లాడు. కాపుకాచిన మామ, బావమర్దిలు వినోద్ కుమార్ రెడ్డి ని అడ్డగించి గొడవ చేసి రాళ్లదాడి చేశారు. అక్కడే ఉన్న టూ టౌన్ పోలీసులు దాడిని అడ్డుకుని గాయపడిన బాధితున్ని స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

మాడవీధుల్లో ఊరేగిన శ్రీనివాసుడు

విశాలాంధ్ర- మదనపల్లె : ఉగాది పర్వదినం సందర్భంగా మదనపల్లె దేవళం వీధిలో కొలువై ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి సమేతంగా ఆదివారం రాత్రి మాడ వీధుల్లో ఊరేగారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అధిక సంఖ్యలో ప్రజలు ఊరేగింపు ఉత్సవంలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా మదనపల్లె డిఎస్పీ దర్బార్ కొండయ్య నాయుడు, పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. 2 టౌన్ సిఐ రామచంద్ర, మదనపల్లి రూరల్ సర్కిల్ సిఐ సత్యనారాయణ, తాలూకా సీఐ కళావెంకటరమణ, ఎస్సైలు కే శివకుమార్, దిలీప్ కుమార్, ఏపీఎస్పీ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సుమారు నెల రోజులపాటు ఉపవాస దీక్షలు పాటించారు. ఆయా ప్రాంతాలలోనే ఈద్గా వద్దకు వెళ్లి సామూహిక ప్రార్థనలు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వారందరూ అల్లాను వేడుకున్నారు. బంధు మిత్రాదులతో కలిసి భోజనం చేశారు.

నల్లబ్యాడ్జీలతో ముస్లిం సోదరుల నిరసన

విశాలాంధ్ర-వేంపల్లి: పులివెందుల నియోజకవర్గం వేంపల్లిలో సోమవారం వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం సోదరులు అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఖాజీ కరీముల్లా మాట్లాడుతూ ముస్లిం సోదరుల మనో భావాలను విఘాతం కలిగిస్తున్న వక్ఫ్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరారు. వక్ఫ్ బిల్లును రద్దు చేయాలని అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంటులో గళం ఎత్తాలని చెప్పారు. పార్లమెంటులో బిల్లు వెనక్కి తీసుకొనేంత వరకు వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తామని ఆయన వెల్లడించారు.

సుండుపల్లెలో ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర - సుండుపల్లె : రంజాన్ ముగింపు వేడుకలు ముస్లిం మైనార్టీలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణం లోని ఈద్గాలో ఈద్ ఉల్ ఫితర్ ప్రార్థనలకు మత పెద్దల ఆధ్వర్యంలో ఈదు గాలో జరిగే ప్రార్థనలకు ముస్లిం సోదరులు ఉదయమే భారీగా చేరుకున్నారు. ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులను ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. స్నేహం,కరుణ, క్షమ, క్రమశిక్షణ,దయాగుణాలకు ప్రతీకగా నిలిచే రంజాన్ పర్వదినం మానవాళిని ఆదర్శంతంగా తీర్చిదిద్దబడుతోందని అన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరు సంతోషకంగా గడపాలని ఆకాంక్షించారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర-నందలూరు : మండలంలో సోమవారం రంజాన్ పండుగ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని అన్నీ మస్జిద్ ఈద్గా నందు రంజాన్ పండుగ ప్రత్యేక ప్రార్థనల్లో ముస్లిం సోదరులు పాల్గొనడం జరిగినది. అదే విధంగా మండలంలోని పలు ప్రాంతాల్లోని ఈద్గాలలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు గురువులు మాట్లాడుతూ రంజాన్ మాసం ఔన్నత్యాన్ని తెలియజేస్తూ పేద ధనిక వ్యత్యాసం లేకుండా నెల రోజులపాటు లోక కళ్యాణం కోసం కఠోర ఉపాస దీక్ష చేపట్టిన ప్రతి ఒక్కరికి ఆ అల్లా కరుణ కటాక్షాల వల్ల మేలు జరుగుతుందని,

ఉద్యోగ,ఉపాధి కల్పనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభల లోగో ఆవిష్కరించిన ఏఐవైఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-కడప రూరల్ : సమగ్ర యువజన విధానం అమలు కాకపోవడంతో రోజురోజుకు దేశంలో నిరుద్యోగం పెరుగుతుందని దీనిని వెంటనే నిర్మూలన చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి శివ నాగేంద్ర జిల్లా సహాయ కార్యదర్శి బలరాం నాయక్ డిమాండ్ చేశారు. కడప జిల్లా కేంద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభల లోగో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ అమలు కాకపోవడం వలన దేశంలో నిరుద్యోగం పెరుగుతూ వస్తుందని, మత రాజకీయాలు తప్ప దేశంలో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించడం లేదని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేస్తున్నారని,దీని వలన ఉపాధి ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు లేక వలస వెళుతున్నారని, నిరుద్యోగులకు ఆదుకొని నిరుద్యోగ భృతి ఇవ్వాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ ద్వారా దేశంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్న నేపథ్యంలో ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. మోడీ ప్రభుత్వం మత ఘర్షణలు రాజకీయ లబ్ధి కోసం నేటి వరకు కొనసాగిస్తున్నారని అన్నారు. యువకుల హక్కులు, యువత మార్పు లక్ష్యంగా మే 15 నుండి 18వ తేదీ వరకు తిరుపతి నగరంలో ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని, దేశవ్యాప్తంగా వెయ్యి మంది ప్రతినిధులు పాల్గొంటారని, మే 15న వేలాది మంది నిరుద్యోగులతో తిరుపతిలో ప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తామని నిరుద్యోగ సమస్యలు,యువత హక్కులపై భవిష్యత్ పోరాటాలకు ఈ మహాసభలు గొప్ప వేదిక కానున్నాయని వారు పేర్కొన్నారు.

విభజన హామీల అమలు కోసం ప్రత్యక్ష కార్యాచరణ

ఆల్ ఇండియా జై హింద్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దశరథరాం రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : విభజన హామీల అమలు కోసం ప్రత్యక్ష కార్యాచరణ రూపొందించినట్లు ఆల్ ఇండియా జై హింద్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దశరథరాం రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీల అమలు కోసం పాఠశాలల మూసివేత, ప్రజా ప్రతినిధులను ఘోరావ్ చేయడం, ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించడం, వాహనాలు తిరగకుండా అడ్డుకోవడం, సకల జనుల సమ్మె, నిరాహార దీక్షలు, ధర్నాలు, మిలియన్ మార్చ్ నిర్వహిస్తామని చెప్పారు. శాసనసభలో ప్రత్యేక హోదా తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, సిఆర్‌వి ప్రసాద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఎంఎఎస్ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవానికి

అందరూ ఆహ్వానితులే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని రాజ్ కన్వెన్షన్ పక్కన కొత్తకోడూరుకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన 2 ఏప్రిల్ 2025 న బుధవారం ఉదయం ప్రారంభించే మాదిగ అభ్యుదయ సంక్షేమ సంఘం నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి అందరూ ఆహ్వానితులే అని మాదిగ అభ్యుదయ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొమరాల రాజశేఖర్ కోరారు. కార్యాలయం ప్రారంభోత్సవానికి సకాలంలో సమాచారం ఇవ్వలేక పోయాం ఇదే ఆహ్వానంగా మన్నించి అందరూ హాజరై మాదిగ అభ్యుదయ సంక్షేమ సంఘం అభివృద్ధికి మీ అమూల్యమైన సలహాలు ఇచ్చి సహకరించాలని రాజశేఖర్ హృదయ పూర్వకంగా కోరారు.

వైభవంగా సిరిమానోత్సవం

విశాలాంధ్ర - మైలవరం : మండల పరిధిలోని వద్దిరాల గ్రామంలో సుంకులాంబ తిరునాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిరిమాను మహోత్సవం ఘనంగా జరిగింది. ప్రతి యేడాది ఉగాది పర్వదినాన మరుసటి రోజు సుంకులాంబ అమ్మవారి రథం అనగా సిరిమానును ఆలయం చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణ చేస్తారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తలమంచి పట్నం ఎస్సై లక్ష్మీనారాయణ గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమినేతలు మాజీ సర్పంచ్ సింగన పల్లె చంద్రశేఖర్ రెడ్డి,ఉపేంద్ర నాథ్ రెడ్డి, నీలకంఠా రెడ్డి, అల్లంరాజు గంగాధర్ యాదవ్, పెద్దిరాజు యాదవ్, చంద్ర పెద్దిరాజు యాదవ్, గురవయ్య యాదవ్, మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన పండుగలలో రంజాన్ ఒకటి. ముస్లిం సోదరులు 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు ముగిసిన తర్వాత భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు జరుపుకుంటారు. సోమవారం మండల కేంద్రంలోని రెడ్డివారిపల్లెకు సమీపంలోని దర్గా వద్ద ముస్లిం మైనార్టీ సోదరులు ఈద్ ముబా రక్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మత గురువు మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ముస్లిం సోదరులు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

విశాలాంధ్ర - ముద్దనూరు : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు అయిన ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొర్రపాడు గ్రామం నుండి వెల్దుర్తి వెళుతుండగా ఉమ్మారెడ్డి పల్లె వద్ద పంది ఢీకొనడంతో ద్విచక్ర వాహనం బోల్తా పడి ఓబులమ్మ (34) తీవ్ర గాయాలు కాగా తన భర్తకు గాయాలు కావడంతో వెంటనే స్థానికులు 108 సమాచారం ఇవ్వడంతో పైలెట్ సుబ్రమణ్యం,ఇఎంటి మహేష్ సంఘటన స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించామని తెలిపారు.

వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా

నల్లబ్యాడ్జీ కట్టిన ఐద్రీస్ సయ్యద్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలంటూ సోమవారం ఉదయం ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి ఖలీల్ సయ్యద్ మనవడు ఐద్రీస్ సయ్యద్ నల్లబ్యాడ్జీ కట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఖలీల్ సయ్యద్ మాట్లాడుతూ వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని చిన్న పిల్లల్లో కూడ కేంద్ర ప్రభుత్వం పైన వ్యతిరేకత పెరిగిందన్నారు.వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శాసనసభ లో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ముస్లిం సోదరులు అందరూ కలిసి ఉద్యమాలు చేపడతామన్నారు.

అనారోగ్యంతో పొన్నవోలు సర్పంచ్ మృతి

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మండలంలోని పొన్నవోలు కొత్తపల్లి సర్పంచ్ తుమ్మలూరు అంకయ్య అనారోగ్యంతో (75) మృతి చెందారు. చలమారెడ్డి కొట్టాలు గ్రామానికి చెందిన సర్పంచ్ అంకయ్య నెల రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ నెల్లూరు సీఎంసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం స్వగ్రామానికి వచ్చారు. శనివారం రాత్రి ఆయన మృతి చెందినట్లు ఆయన కుటుంబసభ్యులు తెలిపారు.

సేవకు ఉగాది పురస్కారము

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గౌడ చేయూత సంఘాన్ని స్థాపించి గత 6 సంవత్సరాలుగా ఉమ్మడి కడప జిల్లాలోని గౌడ కులస్థుల విద్యాభి వృద్ధికి కృషి చేస్తున్న ఒంటిమిట్ట సబ్ ఇన్స్పెక్టర్ మణ్యం రామమోహన్ గౌడ్‌ను ప్రొద్దుటూరు గౌడ సేవా సంఘం ఘనంగా సత్కరించింది. నందిని క్లాత్ మార్కెట్‌లో గల సీమాంధ్ర బీసీ కార్యాలయంలో ప్రొద్దుటూరు గౌడ సేవా సంఘం అధ్యక్షులు రామయ్య గౌడ్, సెక్రటరీ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా గౌడ చేయూత సంఘం చైర్మెన్, సబ్ ఇన్‌స్పెక్టర్ మణ్యం రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ గౌడ చేయూత సంఘం ప్రధానంగా మెరిట్ విధ్యార్ధులను దృష్టిలో ఉంచుకొని వారి విద్యాభివృద్ధికి ఆర్ధిక సహాయం అందించడమే కాకుండా, వైద్య పరంగా ఇబ్బంది పడుతున్న వారికి ఆర్ధికంగా ఆదుకో వడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో అత్యధిక మార్కులు సాధించిన విధ్యార్ధు లకు ఒక గ్రాము గోల్డ్ కాయిన్ అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంబరాజు కొండయ్యగౌడ్, బైరగాని తిరుపాల్ గౌడ్‌లు పాల్గొని ప్రసంగించగా గౌడ చేయూత వైస్ చైర్మెన్ మాచర్ల సభ్యులు రణగాని శ్రీనివాసులు గౌడ్, గంజికుంట దస్తగిరి గౌడ్, నరసింహ గౌడ్, రామసుబ్బయ్య గౌడ్, దొంతు సుధాకర్ గౌడ్, సుబ్రమణ్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాయచోటిలో ఘనంగా రంజన్ వేడుకలు

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటిలో రంజాన్ ముగింపు వేడుకలు ముస్లిం మైనార్టీలు ఘనంగా జరుపు కున్నారు. పట్టణంలోని హజరత్ జమాలుల్ల ఈద్గాలో ఈద్ ఉల్ ఫితర్ ప్రార్ధనలకు ప్రెసిడెంట్ బేపారి బషీర్ ఖాన్ ఆధ్వర్యంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బేపారి మహమ్మద్ ఖాన్ కమిటీ సభ్యులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మత గురువు సర్కాజి సర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో ఈద్ ఉల్ ఫితర్ నిర్వహించారు. ఈ ప్రార్ధనలో వైఎస్ఆర్సిపి మైనార్టీ నేతలతో కలిసి వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రార్ధనలు అనంతరం ముస్లిం సోదరులను ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లింలు నెలరోజుల పాటు ఉపవాసదీక్షలు చేయడం గొప్ప విషయమని కొనియాడారు. స్నేహం, కరుణ, క్షమ, క్రమశిక్షణ, దయాగుణాలకు ప్రతీకగా నిలిచే రంజాన్ పర్వదినం మానవాళిని ఆదర్శంతంగా తీర్చిదిద్దబడుతోందని అన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరు సంతోషకంగా గడపాలని ఆకాంక్షించారు.

సుంకులాంబకు టీడీపి ఇంచార్జి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -మైలవరం : జమ్మలమడుగు టీడీపీ ఇంచార్జి భూపేష్ రెడ్డి మండలంలోని వద్దిరాల గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ సుంకులాంబ పరంజ్యోతి అమ్మవారికి సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వద్దిరాల కూటమి నేతలైన మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, సూర్య పెద్దిరాజు యాదవ్,గురువయ్య యాదవ్, బాలరాజు యాదవ్ ఆహ్వానం మేరకు అమ్మవారికి పూజలు నిర్వహించి రాష్ట్రములోని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం సిరిమాను మహొూత్సవము కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కాంట్రాక్టర్ బాల వెంకట గోవింద్ యాదవ్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, సూర్యాపేద్దిరాజు,మాజీ ఎంపిటిసి నరసింహులు, కొండయ్య,బాలరాజు, ఉపేంద్రనాథ్ రెడ్డి, నిలికంఠ రెడ్డి,హుస్సేన్ రెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు.

శివాలయం టెంపుల్ వద్ద బోరు ఏర్పాటు చేసిన సర్పంచ్

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం తిప్పిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ లో శివాలయం నందు నూతన పంచాయతీ నిధులు నుండి బోర్ మరియు కొత్త మోటార్ ను ఏర్పాటు చేసిన సర్పంచ్ బండి నాగేంద్ర బాబు పంచాయతీ లో అతి పురాతన దేవాలయం ఆధుని కరణ చేయు సందర్భంగా నీటి వసతి కొరకు పంచాయతీ నిధులు నుండి నూతన బోర్ కొత్త మోటార్ ను వేయడం జరిగింది.నూతన బోర్ నందు మంచి నీరు బాగా పడినది. గ్రామ పంచాయతీ లోని ప్రజలు ఆదిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు అందరు సంతోషం గా పాల్గొన్నారు. ఇందులో పార్టీలకు అతిధంగా అందరు పాల్గొన్నారు. ఇలాగే శివాలయం నిర్మాణం కావాలని అందరు కోరుకున్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ భాష

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లె పట్టణంలో సోమవారం ఘనంగా రంజాన్ వేడుకలు జరిగాయి. ఆదివారం సాయంత్రం నెలవంక కనబడడంతో రంజాన్ పర్వదినానికి ముస్లిం మత పెద్దలు ప్రకటన చేశారు. దీంతో సోమవారం ఉదయం 7:30 గంటలకే పట్టణంలోని వేల సంఖ్యలోని ముస్లిం సోదరులు బెంగళూరు రోడ్డులోని ఈద్గా వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మహ్మద్ ప్రవక్త బోధనలను ప్రవచించారు. ఈ ప్రత్యేక ప్రార్థనల్లో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాషతోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్, మాజీ వర్క్ బోర్డ్ చైర్మన్ ఎస్ఏ కరీముల్లా, మైనార్టీ సీనియర్ నాయకులు ఎస్ఐ మస్తాన్, తోపాటు పలువురు రాజకీయ పార్టీల లోని సీనియర్ ముస్లిం మైనార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆ లింగం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

విశాలాంధ్ర-నందలూరు : పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని కళా బంధు చిక్కాల బాలాజీ రావు కొనియాడారు. బాలాజీ రావు సతీమణి దివంగత చిక్కాల జయలక్ష్మి స్మారకార్థం నాగిరెడ్డి పల్లె గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు 17 మందికి ఉగాది పండుగను పురస్కరించుకుని నూతన వస్త్రాలు కొనుగోలు నిమిత్తం ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు నగదును ముఖ్య అతిథి సర్పంచ్ సూర్య నారాయణ, దాత చిక్కాల బాలాజీ రావుల చేతుల మీదుగా స్థానిక లైబ్రరీ నందు ఆదివారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ దాతృత్వం కొందరికే వుంటుందని, అటువంటి వారిలో బాలాజీ రావు ఒకరని, పారిశుద్ధ్య కార్మికుల సేవలు గుర్తించి వారికి వస్త్ర దానం చేయడం ఆనందదాయకం అని ఆయన్ను అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర కన్వీనర్ అల్లం అశోక్ కుమార్ మాట్లాడుతూ బాలాజీ రావు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కార్మికుల దినోత్సవం మేడే నాడు పంచాయతీ లోని పారిశుద్ధ్య కార్మికులందరికీ నూతన వస్త్రాలు అందజేస్తామని, అలాగే పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు కూడా నగదు పారితోషికం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల చలపతి,బాలసుబ్రహ్మణ్యం స్వామి, విశ్రాంత రైల్వే ఉద్యోగి చామంచి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా నూతన భవన నిర్మాణము

ఎమ్మెల్యే భూమి పూజ

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ 23వ వార్డు తెలుగు గంగ కాలనీ నందు కస్తూర్బా స్కూల్ ఆవరణంలో కస్తూర్బా జూనియర్ కాలేజీ నూతన భవన నిర్మాణము కొరకు ఫౌండేషన్ స్టోన్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఈ సందర్భంగా కస్తూర్బా స్కూల్ సిబ్బంది పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొనిరాగా,వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించమని ఆదేశించటం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, ధనపాల జగన్, ఆర్ శ్రీనివాసులు, కటార్ కృష్ణ, మాదం రమణ, టిడిపి నాయకులు కరకదులు పాల్గొన్నారు.

ఉగాది పురస్కారం అందుకున్న బహుభాషా కళాకారుడు

విశాలాంధ్ర- పీలేరు : పీలేరుకు చెందిన అంతర్జాతీయ బహుభాషా నాటక, వెండితెర, బుల్లితర నటుడు ఖాదర్ బాష షేక్ ఉగాది పురస్కారం అందుకున్నారు. శ్రీ విశ్వావసునామ సంవత్సరం సందర్భంగా ఆదివారం రాజంపేటలోని జిఎంసి కళామందిరంలో రాయలసీమ కళా పీఠం ఉగాది సంబరాలను నిర్వహించింది. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో నిష్టాతులైన వారిని ఎంపిక చేసి పురస్కారాలు ప్రధానం చేశారు. పీలేరుకు చెందిన అంతర్జాతీయ బహుభాషా నాటక, వెండితెర, బుల్లితర నటుడు ఖాదర్ బాష షేక్ కూడా కళా రంగం నుంచి ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాయలసీమ కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు టీ. లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు షామీర్ బాష ఇతర అతిథులు పురస్కార గ్రహీతలకు జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందించి, శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కళా పీఠం నాయకులు, సభ్యులు ఎస్. వెంకటరమణ, టి. వేణుగోపాల్, కృష్ణ కుమార్, అత్తికేరి కృష్ణ, మద్దిపట్ల వెంకటేశ్వర్లు నాయుడు, నరసింహ, రవీంద్ర, రమేష్ గుప్త, రాజశేఖర్, రామాంజనేయులు, వేణుగోపాల్, సాయికుమార్ పాల్గొన్నారు.

ముస్లింలందరికి పవిత్ర రంజాన్ పండుగ మార్గదర్శకం

-వైసీపీ యూత్ లీడర్ సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర- పీలేరు: పవిత్ర మైన రంజాన్ పండుగ ముస్లిం సోదరులకు మార్గదర్శకం అని వైసీపీ యూత్ లీడర్ పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక వైసీపీ యువ నాయకులు, ఏపీ. టూరిజం శాఖ సభ్యులు షాకీర్ రంజాన్ పండుగకు అయన ప్రత్యేకంగా ఆహ్వాన మేరకు విచ్చేసారు. సుధీర్ రెడ్డి కీ పీలేరు వైసీపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని సాధార స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి ప్రతి ఒక్కరిని పేరు, పేరు న ఆప్యాయంగా పలకరించారు. వైసీపీ ని బలోపేతం చేయాలని అయన ప్రతి ఒక్కరిని కలసి తెలిపారు. అనంతరం షాకీర్ ఇచ్చిన తేనిటీ విందులో పాల్గొన్నారు.

రేపటి నుండి హెూటళ్ల సమయ వేళల్లో మార్పులు

విశాలాంధ్ర-మదనపల్లె: -రంజాన్ మాసంలో మదనపల్లి పట్టణంలో పొడిగించిన సమయ వేళల్లో రేపటి నుంచి (మంగళవారం) యధావిధిగా 10 గంటల లోపే హెూటల్లు షాపులు మూసివేయాలని సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలలో ఉన్న ముస్లిం సోదరులు దృష్టిలో ఉంచుకొని రాత్రి వేళల్లో సమయాలలో కొద్దిగా మార్పులు చేస్తూ 10 గంటల నుండి 10 30 వరకు వీటిని పొడిగించడం జరిగింది.

ఉగాది సంబరాల్లో ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:కడప కలెక్టరేట్ భవనంలో తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలకు జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రంజాన్ ప్రార్థనల్లో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మైదుకూరు : ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మైదుకూరు పట్టణ పరిధిలోని నంద్యాల రోడ్డులో ఈద్గాలో రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం ఉదయం మైదుకూరు మున్సిపాలిటీ పరిధి లోని ముస్లింలతో కలిసి ఎమ్మెల్యే రంజాన్ ప్రార్థనల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ రంజాన్ అందరి జీవితాల్లో, కొత్త వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని అల్లాను ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మానవాళి హితాన్ని ఆకాంక్షించే పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని అత్యంత భక్తి ప్రపుత్తులతో జరుపు కోవాలని ఆకాంక్షిస్తు ముస్లిం సోదర, సోదరీ మణులందరికీ పుట్టా సుధాకర్ యాదవ్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

రంజాన్ సకల శుభాలను అందించాలి

మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: రంజాన్ మాసం క్రమశిక్షణ, ధాతృత్వం, ధార్మిక చింతనల కలయిక అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి తెలిపారు. నెలరోజులు కఠోర వ్రతం పాటించిన వారి శ్రమకు పరిపూర్ణ ప్రతిఫలం లభించే రోజు అని ఆయన అన్నారు. రాయచోటి ప్రాంతం మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఉగాది సంబరాల్లో కలెక్టర్‌చే ఉపాధ్యాయునికి సన్మానం

విశాలాంధ్ర-నందలూరు : అన్నమయ్య జిల్లా రాయచోటి నందు ఆదివారం నిర్వహించిన ఉగాది సంబరాలలో భాగంగా కవి సమ్మేళన కార్యక్రమం నందు నందలూరుకి చెందిన కవి, గణిత ఉపాధ్యాయుడు అల్లం అశోక్ కుమార్ పాల్గొనడం జరిగింది అనంతరం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమాల్లో అల్లం అశోక్ కుమార్‌ని అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు శాలువా, పూలదండ, మెమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈయన ప్రస్తుతం పెనగలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గణితఉపాధ్యాయు డుగాపని చేయుచున్నాడు. అల్లంఅశోక్ కుమార్‌ని కవి ప్రసంగానికి కలెక్టర్ ఆహ్వానించడం నందలూరు వాసులకు గర్వకారణమని ఎస్టియు మండల శాఖ అధ్యక్షులు షఫీ ఉల్లా, రాష్ట్ర నాయకులు మోహన్ రాజు, భరత్ కుమార్ తెలిపారు. ఉగాది సంబరాల యందు సమాజంలో జరుగుతున్న మార్పులు తనదైన శైలిలో అల్లం అశోక్ కుమార్ వచన కవిత్వం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం వారికి దక్కడంతో మండలంలో ఉన్న ఉపాధ్యాయులందరూ హర్షం వెలిబుచ్చారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

తురకపల్లి ఈద్గా వద్ద రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరానికి సమీపంలో గల మాచుపల్లిలోని తురకపల్లి వద్ద గల ఈద్గా నందు పవిత్ర రంజాన్ పురస్కరించుకొని పెద్ద ఎత్తున ముస్లింలు అక్కడికి చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. ఈద్గా సలాఫియా ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ, కడప వారి నిర్వహణలో చాలా సంవత్సరాల నుండి చరిత్ర కలిగిన ఈ ఈద్గా నందు ప్రతి సంవత్సరం రంజాన్ మరియు బక్రీదు పండగల సమయంలో చుట్టుపక్కల ప్రాంతాల నుండి ముస్లింలు కడప నుండి కూడా పెద్ద ఎత్తున ముస్లింలు అక్కడికి వెళ్లి ప్రార్థనలు చేస్తారు. ఇక్కడికి ముస్లింలు ఫ్యామిలీలతో సహా వచ్చి ప్రార్థనలు చేస్తారు. మహిళలు ప్రార్థనలు చేసుకొనుటకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి ఉంటారు. ఇక్కడికి వచ్చిన ముస్లింలందరూ ఒకరికి ఒకరు ఈద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గా వద్ద పిల్లలు, పెద్దలు, ముసలి వాళ్ళు అందరితో ఆహ్లాదకర వాతావరణం నెలకొన్నది.

అధికారుల పనితీరు అధ్వాన్నం -లోపించిన జవాబుదారీతనం

ప్రశ్నలకు సమాధానాలు కరువు- వైకోడూరు సర్పంచ్ కొత్తపు వాసు ధ్వజం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండల రెవెన్యూ అధికారుల పనితీరు అధ్వాన్నంగా ఉందని ప్రజా సమస్యలపై తాము సంధించే ప్రశ్నలకు సమాధానాలు కరువవుతున్నాయని వైకోడూరు గ్రామ సర్పంచ్ కొత్తపు వాసుదేవరెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ చౌకదుకాణాలకు సంబంధించి ఎండీయు వాహనాలు తిరగక పోయినప్పటికీ వాటి నిర్వాహకులకు ప్రతినెలా క్రమం తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు అందిస్తున్న వైనంపై తాను ఇటీవల జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో కూడా ప్రస్తావించానని గుర్తుచేశారు. అయినప్పటికీ ఈ తంతు అలానే కొనసాగుతోందని గుర్తుచేశారు. ఎండీయులకు నెలకు రూ.18వేలు ఇస్తున్నా అందులో సగం కొందరు అధికారుల జేబుల్లోకి చేరుతోందని సర్పంచ్ ఆరోపించారు. వాహనాలు తిరగకపోయినా డబ్బులు చెల్లిస్తున్న వైనంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సదరు అధికారులపై చర్యలకు ఉపక్రమించాలని వాసు కోరారు. గ్యాస్ నిక్షేపాల అన్వేషణలో భాగంగా పంట పొలాల్లో సదరు రైతుల అనుమతి లేకుండానే బోర్లు తవ్విన వ్యవహారంపై అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడం బాధాకరమన్నారు. తమ గ్రామ పరిధిలోని కొత్తపు దేవేందర్‌రెడ్డికి చెందిన భూమిలో బోర్లు తవ్విన కారణంగా సాగులో ఉన్న సీడుజొన్న పంట ధ్వంసమైందని వీరికి పరిహారం ఎవరు చెల్లిస్తారో తమకు బోధపడడం లేదని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సదరు కాంట్రాక్టు సంస్థకు వత్తాసు పలకడంలో ఆంతర్యమేమిటో బోధపడడం లేదని సర్పంచ్ అన్నారు. అధికారుల పనితీరు ఇంత అధ్వాన్నంగా ఎన్నడూ లేదని ఆయన భావోద్వేగంతో అన్నారు. రెవెన్యూ అధికారుల పనితీరుపై తాను ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు స్పష్టం చేశారు.

ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో వైసీపీలో చేరిక

విశాలాంధ్ర -మైలవరం : మండలంలోని వద్దిరాల గ్రామంలో ఇతర పార్టీలకు చెందిన దాదాపు 20 కుటుం బాలు ఇతర పార్టీల నుండి ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం వైసీపీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వైసీపీ లో చేరిన వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ముందుగా గ్రామంలో ఏర్పాటు చేసిన వైసీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తిరుణాల సందర్భంగా సుంకులాంబ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పొన్నపురెడ్డి గిరిధర్ రెడ్డి, చిన్నకొమెర్ల సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, రామాంజనేయ యాదవ్, సర్పంచ్ జయశ్రీ మొదలైన వారు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర-గాలివీడు : మండలకేంద్రంలోని స్థానిక గుర్రాలమిట్ట ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సోమవారం రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు.మండలంలోని పలుగ్రామాల్లో మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఆయా మసీదుల్లో మతపెద్దలు రంజాన్ సందేశాన్ని జనులకు వినిపించి అందులోని మంచి విషయాలకు వెల్లడించారు. ప్రతివ్యక్తి దానగుణం కలిగి ఉండాలని, తనకు ఉన్నదాంట్లో దానం చేయడమే గొప్పలక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని గుర్తుచేశారు. ప్రతిఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూసిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు.అనంతరం తమ పితురుల సమాధుల వద్దకు వెళ్లి నివాళి అర్పించారు.

భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర - కలికిరి: మండల కేంద్రంలో సోమవారం క్రాస్ రోడ్ జామియా ఉలామా మసీదు నందు ముస్లిం మైనారిటీ మత గురువుల ఆధ్వర్యంలో రంజాన్ పండుగ ను నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 30 రోజులుగా ప్రతిరోజు ఉపవాస ప్రార్థనలను నిర్వహించామని అన్నారు అనంతరం ప్రార్థనలను ముగించుకున్న తర్వాత ఒకరికి ఒకరు ఈద్ ముబారక్, చాంద్ రాత్ శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగిందని అన్నారు.

ప్రార్థన స్థలాన్ని పరిశీలించిన బేపారి మహమ్మద్ ఖాన్

విశాలాంధ్ర-రాయచోటి:రంజాన్ ముగింపు నిర్వహించే ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలకు రాయచోటి పట్టణంలోని హజరత్ జమాలుల్లా ఈద్గాను అధ్యక్షుడు బేపారి బషీర్ ఖాన్ అద్వర్యంలో సర్వాంగ సుంద రంగా తీర్చి దిద్దినట్లు వర్కింగ్ ప్రెసిడెంట్ బేపారి మహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. సోమవారం జరిగిన ప్రార్థనల కోసం ఆదివారం పను లను మైనార్టీ నేతలతో కలిసి వారు పరిశీలించారు. ఈద్గా ప్రాంగ ణంలో ఒజుఖన తో పాటు త్రాగు నీరు ఏర్పాటు కావాల్సిన చర్యలను తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే ముఖ్యమైన పండుగ రంజాన్ అని ఉపవాసాలతో గడిపే రంజాన్ నెలకు ముగింపు రోజున మత గురువు అద్వర్యంలో ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలను పవిత్రంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు అన్నా సలీం, బేపారి జబిబుల్లాఖాన్, గౌస్ బేగ్, ఖలీల్ బేగ్, వైరస్ బేపారి అసద్ ఖాన్, ముజాఫర్ ఫైజాన్, రిజ్వాన్, ఖాదర్ ఖాన్, షామీర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పవిత్ర రంజాన్ వేడుకలు

పేదలకు దానధర్మాలు చేయడమే ఇస్లాం ముఖ్య ఉద్దేశం

పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : నీరు పేదలకు దానధర్మాలు చేయడం, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ఇస్లాం ముఖ్య ఉద్దేశమని జమ్మలమడుగు ఆస్థాన ఏ కమాలియ జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి పేర్కొన్నారు. సోమ వారం జమ్మలమడుగు పట్టణంలోని పెన్నానది ఒడ్డున గల షాహి ఈద్గా ఆవరణంలో పవిత్ర రంజాన్ పండుగ నమాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ పండుగ నమాజు చదివారు. అనంతరం ప్రసంగిస్తూ పవిత్ర రమజాన్ విశిష్టత మరియు పవిత్ర రంజాన్ మాసంలో కాకుండా ఇతర సమయాల్లో కూడా పేద సాదలకు తమ శక్తిమేర సహాయ సహకారాలు చేయడం, ఇతరులతో కలిసి మెలిసి వెలగడం, ప్రతి రోజూ 5 పూటలా నమాజు చదవడం, ఉపవాసాలు పాటించడం ఇస్లాం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు పాటించిన ఉపవాస దీక్షలకు మాన వులు జీవిత కాలంలో చేసినపాపాలు ప్రక్షాళన చేయాలని యావత్ ముస్లింల కోసం ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి కుటుంబీకులు, గురువులు ముస్లిం మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులు, చిన్నారులు పవిత్ర రంజాన్ పండుగ నమాజు ఆచరించారు.

సిఎం చేతుల మీదుగా

పందిటి కృష్ణమూర్తికి రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని పాత మామిళ్ళ పల్లెకు చెందిన రైతు పందిటి కృష్ణమూర్తి విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారాన్ని ఆదివారం అందుకున్నారు. కృష్ణమూర్తి వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు అవలంబించి ప్రతి ఏటా గణనీయమైన పంట ఉత్పత్తిని సాధించారు. దాంతో కృష్ణమూర్తి వ్యవసాయరంగానికి చేస్తున్న కృషిని గుంటూరు లామ్ ఫార్మ్ ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు గుర్తించి ఉగాది పురస్కారానికి ఎంపిక చేశారు. బహుమతి ప్రధానోత్సవ సందర్భంగా కృష్ణమూర్తికి శాలువా, ప్రశంసా పత్రం, మొమెంటుతో పాటు రూ.5000నగదు బహుమతిని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సమక్షంలో అందుకున్నారు.

జడ్పీ చైర్మన్‌కు స్వగ్రామంలో ఘన స్వాగతం

ఊరేగింపులో జిల్లా చైర్మన్ రామ గోవిందారెడ్డి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలం పలుగురాళ్లపల్లె పంచాయతీ జోకు పల్లె గ్రామానికి చెందిన ముత్యాల రామ్ గోవిందా రెడ్డి బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి సభ్యులుగా పదవిలో ఉంటూ జిల్లా పరిషత్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి తన సొంత గ్రామానికి జోకు పల్లెకు రావడంతో తన బంధువులు మధ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా విజయవంత ర్యాలీని గ్రామస్తులతో కలిసి జరిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారిమఠం మండల పరిషత్ అధ్యక్షులు వీరనారాయణరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ తనయుడు, యువజన నాయకుడు ముత్యాల శ్రీనివాసులు రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నేలటూరు సుబ్బారెడ్డి, కొండ వెంకట్రాంరెడ్డి, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నియోజకవర్గ పంచాయతీ విభాగం అధ్యక్షులు మన్యం శంకర్ రెడ్డి, ముడమాల, ఎంపిటిసి భర్త, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం రామగురివి రెడ్డి, ముడమాల మాజీ సర్పంచ్ శీలం పెద్దిరెడ్డి, నలుగురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనకొండు నరసింహులు, రామ్మోహన్ రెడ్డి, బైరి రమణారెడ్డి,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు

తలపడుతున్న 56 జట్లు -మానసిక ఉల్లాసానికి క్రీడలు

ఎమ్మెల్యే ఆది, ఇన్‌ఛార్జి భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని వైకోడూరు గ్రామంలో దివంగత మాజీ సర్పంచ్ సిరిగిరెడ్డి సునంద జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న కోడూరు ప్రీమియం లీగ్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు కొనసాగుతున్నాయి. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి నియోజకవర్గ టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పోటీలను ప్రారంభించిన సంగతి తెలిసిందే. క్రీడాకారులతో కరచాలనం చేసిన వీరు శారీరక మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో జయాపజయాలను పరిగణలోకి తీసుకోకుండా పోటీలలో పాల్గొనాలని ఉద్బోధించారు. కాగా ఇక్కడ జరుగుతున్న పోటీలలో రాష్ట్ర నలుమూలల నుండి మొత్తం 56 జట్లు తలపడనుండడం విశేషం. నిర్వాహకులు క్రీడాకారులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించారు. పోటీలలో గెలుపొందే జట్లకు సంబంధించి విన్నర్ జట్టుకు రూ.1.50లక్షలు, రన్నర్స్‌కు రూ.75వేలు వంతున నగదు బహుమతులు ఇవ్వనున్నారు.

ముస్లింల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ముస్లింల అబివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం పెద్ద పీఠ వేసిందని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాది మరియు గ్రామీణ పరిశ్రమల శాఖ ఛైర్మన్ కస్తూరి కోటేశ్వరచౌదరి (కెకె) పేర్కొన్నారు. 30 రోజుల పాటు ముస్లింలు భక్తిశ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్షలు చేసి ఆఖరి ముగింపు రోజు సోమవారం ఉదయం 9 గంటలకు మైసూరువారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఈద్గా మైదానంలో జరిగిన నమాజ్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈద్గా మైదానాల ఏర్పాటుకు అవసరమైన మేరకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. 11 మసీదు ల పరిధిలోని మొత్తం వేలాదిమంది ముస్లింలు ఒకే చోట ప్రార్దనలో పాల్గొన్నారు. హిందూముస్లింలు పరస్పరం ఆలింగనం చేసుకుంటూ ఈద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మత గురువు షకీల్ అహ్మద్ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్దనలలో తాతంశెట్టి నాగేంద్ర, ముక్కా విశాల్ రెడ్డి, సాయివికాస్ రెడ్డి, పంతగాని నరసింహప్రసాద్, పోతురాజు నవీన్,నార్జాల హేమరాజ్, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి, పిఎస్ వేణు, పగడాల వెంకటేష్, చంద్రశేఖర్, సయ్యద్ ఆదాం సాహెబ్, వైఎస్ అన్వర్ భాష,సయ్యద్ షబ్బీర్ బాష, మౌలా పఠాన్, ఇర్ఫాన్, ముజీబ్, అబ్దుల్ సలాం, సయ్యద్ ముహమ్మద్ జిక్రీ, జుబైర్, సిహెచ్ రమేష్ బాబు, కరీముల్లా, వాటర్ లాల్ భాష, రౌఫ్, ఫర్దిన్ తదితరులు తలకు టోపీలు ధరించి నమాజ్ లో పాల్గొని హిందూ ముస్లిం ఐక్యతను చాటారు. మత

సామరస్యం వెల్లివిరిసింది. ఈద్గా మైదానం కమిటీ సభ్యులు భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించి మానవత్వం చాటుకున్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అదేశాల మేరకు రాజంపేట ఎఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే అద్వర్యంలో ఈద్గా మైదానం వద్ద ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ కె హెమసుందర్ రావు,ఎస్ఐ జి నవీన్ బాబు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ప్రార్దనలు ప్రశాంతంగా జరగడానికి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అనంతరం వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం సోదరులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలియజేశారు.

ఒంటిమిట్ట రామయ్య కల్యాణానికి రండి

ముఖ్యమంత్రికి ఆహ్వాన పత్రిక అందించిన టీటీడీ ఛైర్మన్, ఈవో

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11వ తేదీ నిర్వహించే స్వామివారి కల్యాణోత్సవానికి విచ్చేయాలని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జె.శ్యామలరావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రిని కలిశారు. బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందించారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

: ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి స్పష్టంచేశారు. వేంపల్లె మండలం గిడ్డంగివారిపల్లె గ్రామంలో సోమవారం ఆ గ్రామ టిడిపి నాయకుడు మల్లంగి భాస్కర్‌రెడ్డి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సరం అందరికీ మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశమన్నారు. అర్మత కలిగిన ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు లభిస్తాయన్నారు. ఇక రైతుల విషయంలో కూడా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందన్నారు. ఇటీవల లింగాల మండలంలో సంబవించిన పెనుగాలులకు అరటితోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, జరిగిన గంటల వ్యవధిలోనే సీఎం చంద్రబాబు, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడులు స్పందించడం అభినందనీయమన్నారు. రైతులకు సంతృప్తికరమైన పరిహారం ఇప్పించేందుకు తన వంతు కృషి చేస్తానని రామగోపాల్‌రెడ్డి వెల్లడించారు.

ఉగాది పురస్కారం అందుకున్న జర్నలిస్టు సూరిబాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సీనియర్ పాత్రికేయులు సూరిబాబు స్వర్ణ కలశం శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పురస్కారం అందుకున్నారు. సోమవారం హైదరాబాదులోని చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో మహతి ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాల కార్యక్రమంలో హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ బూర్గుల మధుసూదన్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. సూరిబాబు 29 సంవత్సరాలుగా పలుసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 25 సంవత్సరాలుగా జర్నలిజంలో రాణిస్తూ జర్నలిస్టుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు నిర్వహించారు. వందలాది మంది విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన, టాలెంట్, సంగీత,నృత్య పోటీలు నిర్వహించి ప్రశంసా పత్రాలు అందజేసి ప్రోత్సహించారు. ఎంతోమంది కవులను, కళాకారులను సత్కరించారు. హైదరాబాద్ రవీంద్ర భారతి, చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో నాలుగుసార్లు కడప జిల్లా కళాకారులతో మువ్వల సందడి పేరిట నృత్య కార్యక్రమాన్ని నిర్వహించి పలు అవార్డులు,సత్కారాలు అందుకున్నారు. ఒకే వేదికపై 76 మంది చేనేత కార్మికులను ఘనంగా సత్కరించారు. జర్నలిజం ఔన్నత్యం తెలిపే విధంగా, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతిబింబించే విధంగా పాటలు రాసి వీడియో ఆల్బమ్స్ కూడా విడుదల చేశారు. శ్రీ చౌడేశ్వరి మాత పై రూపొందించిన 'అమ్మ చూడమ్మ' వీడియో ఆల్బమ్ పాటను కూడా 14న ప్రెస్‌క్లబ్ లో జరిగే కార్యక్రమంలో ఆవిష్కరించనున్నారు.

విందు కార్యక్రమంలో మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం రాయచోటి పట్టణంలోని బోస్ నగర్ నందు నివాసం ఉంటున్న తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు బొనమల ఖాదర్‌వలీ ఇచ్చిన విందుకు హాజరయ్యారు. పవిత్రమైన పండుగ రంజాన్ సందర్భంగా టిడిపి నాయకుడు ఖాదరవల్లి మంత్రిని ఆహ్వా నించి విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.